విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

మంగళవారం 10 సెప్టెంబర్ 2024 — 8 పేజీలు

ఉచిత ఇసుక విధానం పారదర్శకంగా అమలు చేస్తాం

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ఉచిత ఇసుక విధానాన్ని క్రమబద్ధీకరించడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటోందని, పారదర్శకంగా అమలు చేస్తామని ఇసుక రవాణ చేసే లారీ యాజమాన్యాలు తమ వాహనాలను రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా లారీ యజమానులకు సూచించారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా జిల్లా ఇసుక సమన్వయ శాఖల అధికారులు, లారీ యజమానులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వ ఉచిత ఇసుక విధాన పాలసీపై వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉచిత ఇసుక విధానంలో కొత్త మార్గదర్శకాల మేరకు పంపిణీ విధానం ఉంటుందన్నారు. పూర్తి పారదర్శకత, జవాబుదారీ తనంతో ఉచిత ఇసుక పంపిణీ జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఆన్ లైన్ ద్వారా లారీ యాజమాన్యాలు తమ వాహనాలను రిజిష్టర్ చేసుకోవాలన్నారు. జిల్లాలో ఇంత వరకు 70 వాహనాల రిజిస్ట్రేషన్ జరిగిందని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వాహన యజమానులు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఎంప్యానల్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. నూతన ఇసుక విధానం ప్రజలకు మేలు జరిగేలా ట్రాన్స్ ఫోర్టర్లు సహకరించాలన్నారు. అదే విధంగా ట్రాన్స్ ఫోర్టర్లకు అవసరమైన సహకారాన్ని కూడా అందిస్తుందన్నారు. లారీ టిప్పర్ల కెపాసిటీని బట్టి ధరలు నిర్ణయించడం జరుగుతుందని స్పష్టం చేశారు. జిల్లాలో ఎక్కడా అక్రమ ఇసుక రవాణాకు తావులేకుండా ట్రాన్స్ ఫోర్టర్లు సహకరించాలన్నారు. లారీలు ఇసుక కోసం గంటల తరబడి ఎదురు చూడవలసిన అవసరం లేదని, ఆన్లైన్ లో బుక్ చేసుకోగానే ట్యాగ్ చేసిన వాహనదారుని మొబైల్ నెంబర్ కు టైం, స్లాట్ ఇవ్వడం జరుగుతుందని, లారీ కెపాసిటీని బట్టి ధర నిర్ణయించడం జరుగుతుందని స్పష్టం చేసారు. లారీ యజమానులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, పారదర్శకంగా పాలసీ ను అమలు చేయడం జరుగుతుందని, ఇసుక రవాణాకు వాహనాల రవాణా చార్జీలను రాష్ట్రమంతటా ఒకే విధంగా ఉండేలా ప్రభుత్వం నిర్ధారిస్తుందన్నారు. లారీ యజమానులు ఉచిత ఇసుక రవాణాకు సంబంధించి రవాణా చార్జీలు, అంశాలను జిల్లా కలెక్టర్ వారి దృష్టికి తీసుకువచ్చారు. అందుకు సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని వారికి కలెక్టర్ తెలిపారు. సమావేశంలో మైనింగ్ డిడి జగన్నాధరావు, ఇరిగేషన్ ఎస్.ఈ మురళి కృష్ణ, మార్కాపురం మైనింగ్ ఎడి విష్ణువర్ధన్, అనుబంధశాఖల జిల్లా అధికారులు, లారీ యాజమాన్యం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులను ఆదుకుంటాం

మంత్రులు వీరాంజనేయ స్వామి, రవికుమార్

వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని మంత్రులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్ బాధితులకు భరోసానిచ్చారు. సోమవారం ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో సుమారు మూడు గంటల పాటు జక్కంపూడి కాలనీ, చిట్టి నగర్, సితారా సెంటర్ వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రులు విస్తృతంగా పర్యటించారు. మోకాళ్ల లోతు నీటిలో మంత్రులు ఇరువురు కలిసి బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులు ప్రధానంగా విద్యుత్, నీటి సరఫరా లాంటి సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకు వచ్చారు. వరద నీరు ఎక్కువగా ఉండడం కారణంగా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా విద్యుత్‌ను నిలిపి వేసినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. జక్కంపూడి కాలనీ లోని ప్రతీ బ్లాక్‌కు విద్యుత్‌ను పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. 2లో

- విశాలాంధ్ర బ్యూరో, ఒంగోలు :

అలుపెరుగని కార్మిక యోధుడు
ముత్తిరెడ్డి బాలనాయుడు

- సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ
- పట్టణంలో సీపీఐ, ఏఐటీయూసీ జెండాలు ఆవిష్కరణ

విశాలాంధ్ర - బాపట్ల : కార్మికుల అభ్యున్నతే ధ్యేయంగా కార్మికుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన కామ్రేడ్ ముత్తిరెడ్డి బాలనాయుడు సేవలు చిరస్మరణీయమని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు. బాపట్ల పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో సోమవారం ది బాపట్ల టౌన్ కిరాణా సిమెంట్స్ అండ్ ముఠా వర్కర్ యూనియన్ ఆధ్వర్యంలో కామ్రేడ్ ముత్తిరెడ్డి బాలనాయుడు 13వ వర్ధంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. తొలుత బాపట్ల పట్టణంలోని మూడవ వార్డులో ఆయన స్వగృహంలో సీపీఐ జెండాను సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు జెబీ శ్రీధర్ ఆవిష్కరించారు. అంబేద్కర్ సెంటర్లో సిపిఐ జెండాను జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ ఏఐటీయూసీ జెండాను నియోజకవర్గ అధ్యక్షులు సన్నమూరి శ్రీనివాసరావు, ఏఐటీసీ కార్యాలయం వద్ద ముఠామేస్త్రి ముత్తిరెడ్డి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో నాయకులు, ముఠా కార్మికులు ముత్తిరెడ్డి బాలనాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా - మిగతా 2 లో

అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలి

కలెక్టర్ వెంకటమురళి

విశాలాంధ్ర - బాపట్ల : ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యల పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి పత్రం ద్వారా విన్నవించారు. తన పరిధిలోని వాటికి ఆయన తక్షణమే పరిష్కార మార్గం చెప్పారు. ఇటీవల జిల్లా సంయుక్త కలెక్టర్‌గా నియమితులైన ప్రకార్ జైన్‌ను జిల్లా అధికారులందరికీ కలెక్టర్ పరిచయం చేశారు. వరద విపత్తు నిర్వహణలో జిల్లా సంయుక్త కలెక్టర్ తో పాటు జిల్లా అధికారులంతా తమ విధులను సమర్థంగా నిర్వహించారని ప్రశంసించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు ఆన్‌లైన్‌లో వచ్చిన పిజిఆర్ఎస్ అర్జీలను పరిశీలించాలన్నారు. పిజిఆర్ఎస్‌పై మండల, గ్రామ స్థాయి అధికారులు, ఉద్యోగులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. అధికారులు నిర్లిప్తంగా ఉండడం ద్వారానే కొన్ని అర్జీలు పునరావృతం అవుతున్నాయన్నారు. ఇప్పటికే 78 అర్జీలు పునరావృతం అయ్యాయన్నారు. అర్జీలు పెండింగ్లో ఉండరాదని ఆదేశించారు. వరద విపత్తు ఎదుర్కోవడానికి జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులంతా కంటిమీద కునుకు లేకుండా పనిచేశారని జిల్లా కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. అధికారులంతా చిత్తశుద్ధితో పనిచేయడం ద్వారా లంక గ్రామాలలో ఒక మరణం నమోదు కాలేదని తెలిపారు. శతాబ్ద కాలం తర్వాత 11.50 లక్షల క్యూసెక్కుల వరద నీరు ప్రవహించినప్పటికీ అందరూ సమన్వయంతో పనిచేశారన్నారు. ప్రజల ప్రాణ, జీవాల నష్టం లేకుండా చర్యలు తీసుకోగలిగామన్నారు. విద్యుత్, తాగునీరు, రహదారుల పునరుద్ధరణకు అధికారులు విశేషంగా కృషి చేశారన్నారు. విస్తృతంగా వరద నీరు ప్రవహిస్తున్న సమయంలో గుండెపోటు వచ్చిన వ్యక్తిని, పక్షవాతం వచ్చిన వ్యక్తిని, గర్భిణీ మహిళను, పాము కాటు వేసిన వ్యక్తిని ప్రాణాలతో కాపాడామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వరద బాధితులను ఆదుకోవటంలో 'ప్రకాశం' ముందంజ — 2 లో..

సాగర్ జలాల వాటాను సక్రమంగా విడుదల చేయాలి — 2 లో..

నేటి నుంచి వరద బాధితుల సహాయార్థం సీపీఐ విరాళాల సేకరణ — 2 లో..

వరద బాధితులను ఆదుకుంటాం

మంత్రులు వీరాంజనేయ స్వామి, రవికుమార్

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని మంత్రులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్ బాధితులకు భరోసానిచ్చారు. సోమవారం విజయవాడలో సుమారు మూడు గంటల పాటు వరద ప్రభావిత ప్రాంతాలు అయిన జక్కంపూడి కాలనీ, చిట్టి నగర్, సితారా సెంటర్ ప్రాంతాల్లో మంత్రులు విస్తృతంగా పర్యటించారు. మోకాళ్ల లోతు నీటిలో మంత్రులు ఇరువురు కలిసి బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. సోమవారం రాత్రికి పూర్తి స్థాయిలో విద్యుత్‌ను పునరుద్ధరించనున్నట్లు అధికారులు మంత్రులకు వివరించారు. ముంపు బాధితులకు భోజనం, తాగునీరు, పాలు ఎలా అందుతున్నాయో అడిగి వివరాలు తెలుసుకున్నారు. బాధితులకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. గతంలో ఎన్నాడూ విజయవాడ ఈ రకంగా ముంపునకు గురికావడం చూడలేదని అన్నారు. ముంపు బారిన పడిన ప్రతి ఒక్కరిని రాష్ట్ర ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకుంటుందని మంత్రులు పేర్కొన్నారు. మరో వైపు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్థానికంగా విద్యుత్ అధికారులు చేపడుతున్న పునరుద్ధరణ పనులను పరిశీలించారు. జక్కంపూడి కాలనీలోని సబ్ స్టేషన్ దగ్గరకు వెళ్లి మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విద్యుత్ పునరుద్ధరణ చర్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో ఉన్న మొత్తం వెయ్యి సర్వీసులకు పూర్తి స్థాయిలో విద్యుత్ పునరుద్ధరణ జరుగుతుందని హామీ ఇచ్చారు. వరద నీరు కారణంగా విద్యుత్ పునరుద్ధరణ పనులకు ఆటంకం కలిగిందని, అయినా వాటిని అధిగమించి పురుద్ధరణ పనులు పూర్తి చేశామని అధికారులు వివరించారు. ఈ క్రమంలో మంత్రి డోలా బాల వీరాంజ నేయస్వామి మాట్లాడుతూ కాలనీలోని బాధితులందరికి బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందిస్తామని తెలిపారు. నీటి ప్రవాహం అదుపులోకి వచ్చిన తరువాత కాలనీ మొత్తం శానిటేషన్ చేయిస్తామని హామి ఇచ్చారు. పాడైపోయిన ఎలక్ట్రానిక్ వస్తువులు, బైక్ లకు ఆయా కంపెనీలతో మాట్లాడి రిపేరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే గల్లా మాధవి పాల్గొన్నారు.

టెర్రరిస్ట్ పాలను తలపించేలా ఐదేళ్ల వైసీపీ పాలన

టీడీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ

విశాలాంధ్ర-ఒంగోలు : గత ఐదు సంవత్సరాల కాలం ఎపిలో టెర్రరిస్టు పాలన తలపించేలా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగించారని టిడిపి ప్రకాశం జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ అన్నారు. ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ ప్రజా నాయకుడు టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు అక్రమ అరెస్టుకు ఏడాది పూర్తయింది. నీతి, నిజాయితీ, చట్టబద్దత, పారదర్శకత చంద్రబాబు ప్రత్యేకత. అందుచేతనే చంద్రబాబును అక్రమ అరెస్టు చేస్తే వర్గాలకు అతీతంగా తిరగపడ్డారన్నారు.

నేటి నుంచి వరద బాధితుల సహాయార్థం సీపీఐ విరాళాల సేకరణ

సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ

విశాలాంధ్ర - బాపట్ల : సీపీఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా వరద ముంపుకు గురైన ప్రాంతాల్లో ప్రజలకు సాయం అందించేందుకు విరాళాల సేకరణ కార్యక్రమం మంగళవారం నుంచి చేపట్టనున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు. సోమవారం సీపీఐ జిల్లా కార్యాలయంలో సింగరకొండ విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో విజయవాడ, గుంటూరు, బాపట్ల జిల్లాలోని కొల్లూరు, భట్టిప్రోలు, రేపల్లె మండలాల్లో వరద ముంపుకు గురై లక్షలాది మంది ప్రజలు నిరాశ్రయు లైయ్యా రన్నారు. సీపీఐ పార్టీ తన వంతుగా చేయూత నిచ్చేందుకు రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందన్నారు. దీనిలో భాగంగా జిల్లాలో సీపీఐ అనుబంధ ప్రజా సంఘాలు, గ్రామ శాఖలు అన్నీ విరివిగా జిల్లా అంతటా విరాళాలు సేకరించాలని పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు, నియోజకవర్గ మండల నాయకులను, కార్యకర్తలను సింగరకొండ కోరారు. సేకరించిన విరాళాలు, నిత్యావసర సరుకులు సీపీఐ జిల్లా సమితి ఆద్వర్యంలో విజయవాడ వరద బాధితులకు అంద జేయనున్నట్లు సింగరకొండ తెలిపారు.

వరద బాధితులను ఆదుకోవటంలో 'ప్రకాశం' ముందంజ

- **ముఖ్యమంత్రి చంద్రబాబుకు విరాళాలు అందజేసిన జిల్లా నాయకులు**
- **దాతలను, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్లను అభినందించిన చంద్రబాబు**

విశాలాంధ్ర -ఒంగోలు : వరద బాధితులను ఆదుకోవడంలో ప్రకాశం జిల్లా నాయకులు దాతృత్వం చూపుతున్నారు. ఆదివారం రాత్రి ఒక్కరోజే ప్రకాశం జిల్లాకు చెందిన పలువురు నాయకులు చంద్రబాబు నాయుడుని కలిసి కోటి రూపాయలు విరాళాన్ని అందజేశారు. అంతకుముందు ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుటుంబ సభ్యులు రూ. 1.5 కోట్లు ముఖ్యమంత్రికి అందజేశారు. అలాగే సోమవారం ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి రెండవ కుమారుడు మా గుంట నిఖిత్ రెడ్డి నెల్లూరు జిల్లా కలెక్టర్ కు రూ. 5 లక్షల విరాళాన్ని అందజేశారు. మాజీ రాష్ట్ర మంత్రి సిద్దా రాఘవరావు కుటుంబ సభ్యులు రూ. 50లక్షల విరాళాన్ని అందజేశారు. క్విస్ విద్యాసంస్థల అధినేత నిడమానూరి నాగేశ్వరరావు ప్రభుత్వం నుండి తనకు పింఛన్ గా వస్తున్న నగదు నుండి రూ. 2 లక్షలను చంద్రబాబు నాయుడుకు అందజేశారు. శ్రీ హర్షిని విద్యా సంస్థల అధినేత గోరంట్ల రవికుమార్ రూ. 10 లక్షల నగదు ముఖ్యమంత్రి అందజేశారు. ఈపాటికే ఒంగోలులోని శ్రీ సరస్వతి విద్యాసంస్థల అధినేత ఏవి రమణారెడ్డి రూ 7 లక్షల రూపాయలను రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు అందజేశారు. అలాగే పెర్ణమెట్టలోని బివి సుబ్బయ్య స్కూల్ యాజమాన్యం రూ. లక్ష రూపాయలు అందజేశారు. వీరే కాకుండా పేస్ ఇంజనీరింగ్ కాలేజ్, శ్రీ ప్రతిభ విద్యాసంస్థలు, శ్రీ హర్షిని విద్యాసంస్థలు, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు, గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ నాయకులు, పలువురు దాతలు ఆహారాన్ని, తాగు నీటిని పంపిణీ చేశారు.

వీరే కాకుండా శోధనగుంట నరసింహారావు, వెంకటరామయ్య లు కూడా బారి విరాళాన్ని ముఖ్యమంత్రికి అందజేశారు.ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో మానవత్వం చూపుతున్న ప్రకాశం జిల్లా వాసులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ సందర్భంగా అభినందించారు. నాయకులను ప్రోత్సహించి జిల్లాను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్న ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు ను చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందించారు.

సాగర్ జలాల వాటాను సక్రమంగా విడుదల చేయాలి

డీఆర్ఓకు వినతి పత్రం అందజేసిన రైతు సంఘాల నేతలు

విశాలాంధ్ర -ఒంగోలు : ప్రకాశం జిల్లాకు కృష్ణా బోర్డు అధికారికంగా ప్రకటించిన నాగార్జునసాగర్ జలాలను సక్రమంగా జిల్లా వాటా అందించాలని రైతు సంఘాల నాయకులు జిల్లా అధికారులను కోరారు. ఒంగోలు లోని కలెక్టర్ కార్యాలయంలో సోమవారం అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో డి ఆర్ ఓ కు వినతి పత్రం అందజేశారు. సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాకు నాగార్జునసాగర్ కుడి కాలవ నుండి 42 టీఎంసీల నీరు రావాల్సి ఉందన్నారు. కృష్ణా బోర్డు ఆధిపత్యంలో సాగర్ నీటి విడుదల జరిగినప్పటికి కుడి కాల్వకింద ఉండే ఆయకట్టుకు విడుదల కావాల్సిన సాగునీటికి ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. ఇప్పటి వరకు ఏ నాడు కూడా 1967 నుండి ఏనాడు ఉమ్మడి ప్రకాశం జిల్లాకు రావాల్సిన నీటి వాటా ఏనాడు రాలేదన్నారు. కృష్ణ బోర్డు ఆదేశాల మేరకు నాగార్జునసాగర్ కుడి కాలువకు నీటి విడుదల జరిగిన ఇప్పటివరకు పూర్తిస్థాయిలో జిల్లాకు రావాల్సిన నిధులు అందించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫల మయ్యాయి అన్నారు. 2018- 19 సంవత్సరంలో 30.6 9 టీఎంసీలు సాగునీరు ఇవ్వగా మూడు లక్షల అరవై ఆరు వేల 625 ఎకరాలు సాగైందన్నారు ఈ ప్రకారం ప్రకాశం జిల్లా ఆయకట్టు గ్యాపు రమారమీ 100 వేల ఎకరాలు. జిల్లా వాటాగా రావాల్సిన నీరు 42 టీఎంసీల పైనే రావాల్సి ఉందన్నారు. కానీ జిల్లాకు వచ్చింది కేవలం 30.69 టీఎంసీలు మాత్రమేనన్నారు. మరో 12 టీఎంసీలు నీరు రావాల్సి ఉందన్నారు. వారి ఆయకట్టు ప్రభుత్వ జీవో ప్రకారం ఆరు లక్షల 74 వేల 263 ఎకరాలు అయితే వారు సాగు చేస్తున్న విస్తీర్ణం ఎనిమిది లక్షలు ఎకరాలని రికార్డు పూర్వకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమా రెడ్డి, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు చిట్టి పాటి వెంకటేశ్వర్లు, అఖిల భారత విప్లవ రైతు సంఘం నాయకులు బి.సుబ్బారావు, ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ సుధాకర్ రావు, ఆచార్య రంగా కిసాన్ సంస్థ నాయకులు మండల శ్రీనివాసరావు, ఎన్ శ్రీనివాసరావు, దాసరి సుందరం పాల్గొన్నారు.

అలుపెరుగని కార్మిక యోధుడు ముత్తిరెడ్డి బాలనాయుడు

(మొదటిపేజీ తరువాయి)

నివాళులర్పించారు. ఈ సందర్భంగా సింగరకొండ, జేబి శ్రీధర్‌లు మాట్లాడుతూ బాపట్ల పట్టణంలో ముఠా కార్మికుల వ్యవస్థాపకులుగా కార్మిక పెద్దన్నగా ముత్తిరెడ్డి బాలనాయుడు అందించిన సేవలు నేటికీ కార్మికులు గుర్తించుకోవడం శుభపరిణామన్నారు. బాలనాయుడు వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచి తనకంటూ ప్రత్యేక గుర్తింపుని తెచ్చుకున్నారన్నారు. రాష్ట్రస్థాయిలో కర్ర సాధన, కబడ్డీ, పలు వైవిధ్యమైన పోటీలలో సత్తాచాటి బాపట్ల ఖ్యాతిని చాటి చెప్పారన్నారు. కల్మషం లేని వ్యక్తిగా కార్మికులకు ఏ సమస్య వచ్చిన ముందుండి నడిపి కార్మికుల హృదయాల్లో నిలిచిపోయారన్నారు. ఆకలి అంటూ వచ్చిన ఏ వ్యక్తికైనా కడుపునిండా భోజనం పెట్టి పంపించే అన్నదాతగా కార్మికులు గుర్తించుకోవడం శుభసూచికమన్నారు. ముత్తిరెడ్డి బాలనాయుడు తను నమ్మిన సిద్ధాంతం కోసం కార్మిక వర్గం కోసం ప్రజల కోసం నిత్యం పోరాటాలు చేశారన్నారు. కూలి రేట్లు పెంచాలని పెరిగిన నిత్యవసర ధరలు తగ్గించాలని కార్మిక వర్గంతో అనేక పోరాటాలు చేశారన్నారు. బాపట్ల పట్టణంలో కార్మిక వర్గం కోసం యూనియన్ ఏర్పాటు చేసి సుమారు వందల కుటుంబాలకు బాలనాయుడు భుక్తి కల్పించారన్నారు. బంధువులంతా కార్మిక వర్గంలో కుటుంబ సభ్యులుగా ఉండేలా నిత్యం కార్మిక వర్గమే తన కుటుంబంగా భావించారన్నారు. ముత్తిరెడ్డి బాలనాయుడు ఆశయాలకు అనుగుణంగా నేడు కార్మికులంతా ఐక్యంగా ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అనంతరం 13వ వార్డుకు చెందిన స్టంట్ మాస్టర్ శ్రీవల్లి శివకుమార్‌కు బాలనాయుడు వర్ధంతి సందర్భంగా కార్మికులు పూలమాలలతో దృశ్యాలవాతో ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్, మహిళా సమైఖ్య జిల్లా కన్వీనర్ జె. రత్నకుమారి, ముత్తిరెడ్డి నాగేశ్వరరావు, మామిడిబత్తుల అశోక్, సింహాద్రి శివయ్య, అంజి, శవనం హరిబాబు, ముఠా కార్మికులు, అభిమానులు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : గర్భవతులు, బాలింతలు బలమైన ఆహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ బి.సునీత అన్నారు. మండలంలోని నూజిలపల్లి అంగన్వాడి కేంద్రంలో సోమవారం పోషకాహార మాసోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గర్భవతులు బలమైన ఆహారం తీసుకున్నట్లయితే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతుడిగా పుడతారని అన్నారు. బాలింతలు ఆకుకూరలు, పండ్లు, కూరగాయలు తింటే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. పిల్లలకు ఏడవ నెల నుండి అనుబంధ ఆహారం పెట్టాలని సూచించారు. అంగన్వాడి కేంద్రంలో ఇచ్చే బాలామృతం పిల్లలకు పెట్టాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏ లేవీ ప్రసాద్, ఏ డబ్ల్యు ఎస్ ఎస్ ఎన్ పద్మ, టి అనురాధ, పి జయశ్రీ, జి ఆదిలక్ష్మి, జి శేషమ్మ పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనోత్సవం

విశాలాంధ్ర-కంభం : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం కంభం పట్టణంలో గణేష్ నిమజ్జన మహోత్సవంని ప్రజలు మేళతాళాలతో, డీజేలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు కంభం పట్టణంలోని సుమారు యాభై విగ్రహాలు నిమజ్జనం జరిగాయి. ఈ మహోత్సవం ఉదయం 10.30 నుండి రాత్రి 10 గంటల వరకు కొనసాగింది. ఈ నిమజ్జన మహోత్సవాన్ని తిలకించడానికి కంభం పట్టణ చుట్టుపక్కల ప్రజలు వేల సంఖ్యలో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కంభం ఇన్చార్జి సర్కిల్ ఇన్స్పెక్టర్ జె.రామ కోటయ్య, ఎస్సై బి నరసింహారావు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే నిమజ్జనానికి వెళ్లే వాహనాలకు, ప్రజలకు, ఎటువంటి అంతరాయం కలగకుండా ముందు జాగ్రత్త చేపట్టారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిమజ్జన మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా నిర్వహించినందుకు. ఎస్సై బి నరసింహారావుకు ప్రజలు ప్రశంస జల్లులు కురిపించారు.

వరద బాధితులకు కేసరి, మేడగం సహకారం

విశాలాంధ్ర-దర్శి : వరద బాధితుల సహాయార్థం దర్శికి చెందిన ప్రముఖ వ్యాపారులు కేసరి శ్రీనివాస్ రెడ్డి, రామచంద్రాపురంకు చెందిన మేడగం పుల్లారెడ్డిలు ఒక్కొక్కరు లక్ష రూపాయలు చొప్పున తెలుగుదేశం పార్టీ నాయకులు కడియాల లలిత్ సాగర్కు అందజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు తుఫాన్ బాధితులకు సహాయార్థం అందజేయాలని ఈ సందర్భంగా లలిత్ సాగర్ చేతుల మీదుగా రెండు లక్షల నగదును అందించారు.

గణేష్ లడ్డు, కలిశం రూ.20.10 లక్షలకు దక్కించుకున్న సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని అయ్యలూరివారిపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు ముత్యాల సుబ్బారెడ్డి గణేష్ లడ్డుపాట 10 లక్షల 10 వేల రూపాయలు, కలిశం పాట 10 లక్షల రూపాయలు పాటపాడి దక్కించుకున్నాడు. అయ్యలూరివారిపల్లి గ్రామంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద సోమవారం మూడవరోజు నిమజ్జనం సందర్భంగా లడ్డు పాట నిర్వహించారు. గ్రామంలో లడ్డుపాట వద్ద పోటా పోటీగా పోటీ పడుతూ కోలాహలంగా హెచ్చుపాట జరిగింది. ఈ లడ్డుపాట ఎక్కువ పాటపాడి ముత్యాల సుబ్బారెడ్డి కలిశం, లడ్డు 20 లక్షల 10 వేల రూపాయలు అందరికంటే ఎక్కువ పాటపాడి దక్కించుకున్నారు. లడ్డు, కలిశం దక్కించుకున్న ముత్యాల సుబ్బారెడ్డిని గణేష్ కమిటీ వారు శాలువా, మెమోంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అయ్యలూరివారిపల్లి సర్పంచి ముత్యాల భారతి నారాయణరెడ్డి వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజనవెంకటరెడ్డి, నాయకులు శివ, సుబ్బారెడ్డి, నారాయణరెడ్డి, శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

గణపతి మండపాలను సందర్శించిన గొట్టిపాటి లక్ష్మి

విశాలాంధ్ర-దర్శి : వినాయక చవితిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన వినాయక చవితి పందిళ్లను మన దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సందర్శించి పూజలు అందుకున్నారు. శివాజీ నగర్‌లో పందిళ్లలో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ప్రారంభించారు. డాక్టర్ లక్ష్మితో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ శాసనసభ్యులు పాపారావు మున్సిపల్ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య మరియు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో వినాయకుడు

- వాడవాడలా కొలువుదీరిన గణనాథుల ప్రతిమలు
- ఉత్సాహంగా వినాయక చవితి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : వినాయక చవితి పండుగను నియోజకవర్గాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పలు ప్రాంతాల్లో గణేష్ ప్రతిమలు ఏర్పాటు చేసి విశేష పూజలు నిర్వహించారు. శనివారం వేకువజాము నుంచే వివిధ మండల పరిధిలోని దేవాలయాల్లో ఆదిదేవునికి తమ విఘ్నాలు తొలగి శుభాలు చేకూరాలంటూ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాత్మా గాంధీ కళా ప్రాంగణం వద్ద ఏర్పాటుచేసిన గణనాథుడు వైభోపేతంగా పూజలు అందుకుంటున్నారు. ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు భజన సంకీర్తనలు మహిళల కోసం ప్రతిరోజు రాత్రి పూజా కార్యక్రమంలో ప్రత్యేకమైన సంస్కృతి కార్యక్రమం కూడా ఏర్పాటు చేయడం జరిగింది ప్రత్యేకంగా మహిళా భక్తుల కోసం పట్టుచీరలు. వెండి ఉంగరాలు, గృహిణులకు ఉపయోగపడే వస్తు సామాగ్రి లాటరీ రూపంలో భక్తులు ఆకట్టుకునేల కమిటీ వారు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు, అదేవిధంగా కమ్మవారిపల్లెలో ఏర్పాటు చేసిన గణపతి దగ్గర ఇదేవిధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మండలంలో ఉమ్మడివరం గంగవరం ముట్లుకుల చిగుపల్లి మర్రిముల నాయుడు పాలెం కవలకుంట్లతో పాట్లు వాడవాడల గణపతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు ఇంటిలో చిన్న వినాయకుని ప్రతిమను తెచ్చుకుని 21 రకాల ఆకులతో పూజించారు. పాటు మండల పరిధిలోని తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలకు భక్తులు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించు కునేందుకు భక్తులు భారీగా బారులు తీరారు. కమిటీ సభ్యులు భక్తు లకు అసౌకర్యం కలుగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. అనంతరం ప్రసాదం పంపిణీలు నిర్వహిస్తున్నారు..

గణేష్ నిమజ్జనోత్సవం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని పలు గ్రామాల్లో వినాయక చవిత పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసిన గణేష్ మహారాజ్ విగ్రహాల నిమజ్జనోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రమైన కొనకనమిట్లలోని గణేష్ మహారాజ్ నిమజ్జన కార్యక్రమంలో యువకులు, చిన్నారులు, మహిళలు నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. అడుగడుగున జై గణేష్ మహారాజ్ కి జై అంటూ గులాములు చల్లుకుంటూ నృత్యాలు చేస్తూ ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం దర్శి దొనకొండ ప్రాంతాల్లోని సాగరు కాలువ, చెరువులో విగ్రహాలను నిమజ్జనం చేశారు. గొట్లగట్టు, చినమనగుండం కాట్రగుంట నాయుడుపేట తదితర గ్రామాల్లోని వినాయకుని విగ్రహాలను నిమజ్జనానికి ఆయా గ్రామాల్లో యువకులు ఉత్సవాలు చేసుకుంటూ నిమజ్జనానికితరలి వెళ్లారు.

వరద బాధితులకు సాయం అందించండి

గొట్టిపాటి లక్ష్మి

విశాలాంధ్ర-దర్శి : వరద బాధితులను ఆదుకునేందుకు దాతృత్వంతో ముందుకు వస్తున్న దాతలకు జేజేలు అంటున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి. వరద బీభత్సంలో అతలాకుతలమవుతున్న బెజవాడ ప్రజలకు మేమున్నామంటూ దర్శి ప్రాంత వ్యాపార వర్గాలు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు ఉద్యోగులు స్వచ్చంద సంస్థల వారు ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు వస్తున్నారు. సోమవారం దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి వారు అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని అందజేయాలని కోరుతూ పలువురు దాతలు తమ ఆర్థిక సహాయాన్ని డాక్టర్ లక్ష్మికి అందజేశారు. డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి ముందుకు వస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని అన్ని వర్గాల ప్రజలను డాక్టర్ లక్ష్మీ కోరారు. డాక్టర్ లక్ష్మీతో పాటు దర్శి మున్సిపల్ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు. దర్శి పట్టణంలో డాక్టర్ లక్ష్మీ చేతుల మీదుగా విరాళాలు అందించిన దాతల వివరాలు. గొర్రె సుబ్బారెడ్డి 10 వేలు, దమా క్రిష్ణ రూ.10 వేలు, ఫనిదపు కోటయ్య రూ. 10వేలు, సనే సుబ్బయ్య రూ.10 వేలు, వెంకటనారాయణ రూ.10వేలు అందిం చారు. ఈ కార్యక్రమంలో దర్శి నగర పంచాయితీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దాతలు గొర్రె సుబ్బారెడ్డి. దమా క్రిష్ణ ఫనిదపు కోటయ్య, సనే సుబ్బయ్య. వెంకటనారాయణ ఉన్నారు.

హెచ్ఐవీపై అవగాహన

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు హెచ్.ఐ వి, ప్రాజెక్టు మేనేజర్ కటికల విజయకుమారి ఎయిడ్స్ నియంత్రణ అవగాహన సదస్సును సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ముఖ్యఅతిథి డాక్టర్ కందుల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు ఎయిడ్స్ నివారణ గురించి విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంకా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.సావిత్రి పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ పేలి సామాన్లు దహనం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని కాట్రగుంట పంచాయితీలో గల ఓబుల్ రెడ్డి వారి పల్లి గ్రామంలో సోమవారం దుగ్గిరెడ్డి కొండారెడ్డి గృహంలో ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి ఇంట్లోని సామాన్లన్నీ దగ్ధమయ్యాయి. ఉదయం స్టవ్ ఆన్ చేయగానే గ్యాస్ లీకై ఒక్కసారిగామంటలు రావడంతో ఇంటిలోని వారు బయటకి పరిగెత్తారు. ఈ ప్రమాదంలో టీవీ, మంచాలు, బట్టలు, సామాన్లు పూర్తిగా కాలిపోయి లక్ష రూపాయలు పైగా ఆస్తి నష్టం వాటిల్లిందని బాధిత కొండారెడ్డి తెలిపారు. మొత్తానికి ప్రాణ నష్టం జరగలేదని ఆయన పేర్కొన్నారు.

CHANGE OF NAME

I, D SUSMITHA spouse of JC441106P, Rank: Sub Maj., Dova Veera Sekhara Rao, resident of Door No.10-81/A, Kollapalem Village, H/o. Peda Pulivarru, Bhattiprolu Mandal, Bapatla District, Andhra Pradesh, Pin - 522257, have changed my name from D SUSMITHA (Old Name) as per my Husband's service records to SUSMITHA DAKARI (New Name) vide affidavit dated 05-09-2024 before the Notary. Henceforth I will be called as SUSMITHA DAKARI for all purposes.

గణేష్ నిమజ్జనానికి భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక అద్దరోడ్డు నందు ఏర్పాటు చేసిన గణేశుని విగ్రహాన్ని సోమవారం నిమజ్జనానికి ఘనంగా తరలించారు. మాగుంట రాఘవరెడ్డి ఆధ్వర్యంలో తెదేపా నాయకులు శృంగారపు నాగసుబ్బారెడ్డి నిమజ్జనంలో పాల్గొన్న భక్తులు, ప్రజలకు భారీ అన్నదానం నిర్వహించారు. తెదేపా మండల నాయకులు నాగులపాటి శివ కోటేశ్వరరావు, కొత్తం రఘునాథరెడ్డి, నిమ్మకాయల సుబ్బారెడ్డి, పత్తి వెంకటేశ్వర్లు, పి.అనంతరాములు తదితరులు పాల్గొని అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. వినాయక చవితి పండుగ రోజు నుండి మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి మేళ తాళాలు, డీజే సౌండ్, బాణా సంచా కాలుస్తూ యువకుల నృత్యాలతో పెద్ద ఎత్తున నిమజ్జనానికి తరలి వెళ్ళారు.

అంగన్‌వాడీలో ఆహారంతో పోషకాలు

విశాలాంధ్ర-దొనకొండ: అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే ఆహారంతో పోషకాలు అందుతాయంటూ సూపర్‌వైజర్ సుభాషిణి తెలిపారు. మండలం లోని పోలేపల్లి పంచాయతీ పుచ్చకాయలపల్లి గ్రామం అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార మాసోత్సవాలు సోమవారం నిర్వహించారు. అంగన్‌వాడీలో అందించే ఫోర్టిఫైడ్ రైస్, పప్పు, నూనె, రాగి పిండి, అటుకులు, చెక్కీలు, ఖర్జూరాలు, బెల్లం, బాలామృతం, గుడ్డు, పాలు వలన పిల్లలకు సమతుల్య ఆహారం అంది ఐరన్ పెరుగుతుందన్నారు. ఆకు కూరలు, కూరగాయలు, రాగిజావ, మునగ ఆకు తీసుకోవాలని ఏఎన్ఎం సంతోషి తెలిపారు. కార్యకర్త రాజ్యలక్ష్మీ, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

ఎస్సైని సన్మానించిన సర్పంచ్

విశాలాంధ్ర-వెలిగండ్ల : నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్సైని కనిగిరి నియోజకవర్గ అధ్యక్షులు, వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో సామరస్య పూర్వక వాతావరణంలో ప్రజలందరికి చట్టంపై అవగాహన కల్పించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన జేమ్స్ చిలకల నారాయణరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, అయినకోట రంగయ్య పొట్లేళ్ల మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే బాలింతలకు ఆరోగ్యం

విశాలాంధ్ర-పీసీపల్లి : పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా గర్భిణులు బాలింతలు ఆరోగ్యవంతంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్వైజర్ జరీనా అన్నారు. సోమవారం మండలంలోని మారెళ్ళ అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహారం వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. బాలింతలకు పౌష్టి కాహారం అందజేసి చిన్నపిల్లకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాల వల్ల కలిగే లాభాలను వివరించారు. తక్కువ ఖర్చుతో మంచి పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని తల్లులు పౌష్టికాహారం తీసుకోవడం వలన పిల్లలకు శ్రేయస్కారంగా ఉంటుం దన్నారు. అంతేకాకుండా రోగనిరోధక శక్తిని పెంపొందించు కోవ చ్చునని పౌష్టికాహారం తీసుకోవచ్చన్నారు.

పాఠశాలల తనిఖీ

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండల విద్యాశాఖ అధికారులు బి.శామ్యూల్ జాన్ మరియు ఎంజె ఇందిరా ప్రసాద్ సోమవారం మండలంలోని పలు పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలల్లో జరుగుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, నాడు నేడు పనులు, పాఠశాల రికార్డులను, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం రుచికరమైన భోజనాన్ని అందించాలని, నాణ్యమైన విద్యను అందించాలని తెలియజేశారు. ఉపాధ్యాయులందరూ ప్రతిరోజు ఉదయం సాయంత్రం ఫేషియల్ అటెండెన్స్ వేయాలని సెలవు పెట్టి ఉంటే లీవ్ అప్లై చేయాలని తెలియజేశారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు ఎం.ఎర్రబాలెం, మర్రివేముల ఎస్సీ. గాజులపాలెం, సింగపల్లి ఈ తనిఖీలో మండల విద్యాశాఖ అధికారులు పాఠశాలలు బి.శ్యామ్యూల్ జాన్, యం.జె ఇందిరా ప్రసాద్ మరియు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చిరంజీవి, రాధాకృష్ణ, షహీనా పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు రూ.85వేల చెక్కు అందించిన 'బోనేని'

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఫౌండేషన్ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు రూ.85,000 చెక్కును గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు అశోక్‌రెడ్డికి గిద్దలూరులోని టీడీపీ కార్యాలయంలో సోమవారం అందజేశారు. వరద బాధితుల సహాయార్థం కొంతమంది దాతల సహాయంతో సీఎం సహాయనిధికి ఈ చెక్కును అందజేయాలని ఎమ్మెల్యేను బోనేని వెంకటేశ్వర్లు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి బోనేని వెంకటేశ్వర్లును అభినందించారు. ఈ కార్యక్రమంలో పందనబోయిన భూపాల్, ఓబుల్ రెడ్డి, అంకయ్య, పుల్లయ్య, శేఖర్, తిరుపతయ్య, అరవింద్, బాలరాజు పాల్గొన్నారు.

ఆర్మీ ర్యాలీని ప్రారంభించిన గొట్టిపాటి లక్ష్మీ

విశాలాంధ్ర-దర్శి : టెరిటోరియల్ ఆర్మీ 75 వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో సైనిక సిబ్బంది దేశవ్యాప్త సైకిల్ ర్యాలీ చేపట్టారు. కాశ్మీర్ లోని సియాచిన్ బేస్ నుంచి మొదలైన ఆర్మీ సైకిల్ యాత్ర సోమవారంకి చేరుకుంది. దర్శి పట్టణం, శివరజనగర్‌లో మొదలైన ఆర్మీ ర్యాలీని దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ప్రారంభించారు. ఆర్మీ యాత్రకు చిహ్నంగా దర్శిలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ చేతుల మీదుగా సైనికులతో కలిసి మొక్కలు నాటి, దేశభక్తికి చిహ్నంగా వీరు చేస్తున్న యాత్ర యువతకు ఆదర్శప్రాయమని కొనియాడారు. అటవీశాఖ అధికారులు సిబ్బంది పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఆర్మీ ర్యాలీకి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయవాడ ముంపు ప్రాంతంలో పర్యటించిన ఎమ్మెల్యే 'ఉగ్ర'

విశాలాంధ్ర-పామూరు : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి విజయవాడ 41వ డివిజన్‌లో వరద బాధితుల సహాయ చర్యల్లో ఇన్చార్జిగా ఉండి పారిశుద్ధ్యం పనులను కార్మికుల చేత చేయించారు. పరిస్థితులు చక్కబడిన తరువాత సోమవారం తిరిగి అధి కారులతో కలిసి 41వ డివిజన్‌లో వరద ప్రభావిత ప్రాంతాలను ఉగ్రనరసింహారెడ్డి పరిశీలించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఉన్న మంత్రులు నారా లోకేష్ బాబు, కొల్లు రవీంద్రలను ఉగ్రనరసింహారెడ్డి మర్యాదపూర్వకముగా కలిశారు. ఆయన వెంట పామూరు మండల టిడిపి నాయకులు యారవ శ్రీనివాసులు ఉన్నారు.

సీఎం సహాయ నిధికి రూ.1.50 లక్షలు

విశాలాంధ్ర-పామూరు : విజయవాడ వరద ప్రభావిత బాధితులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషికి పామూరు పట్టణ తెలుగు యువత నాయకులు పందిటి హరీష్ అభినందనలు తెలిపారు. కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహ రెడ్డి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి వరద బాధితుల సహాయకర్థం పందిటి హరీష్ ఆధ్వర్యంలో ఒక లక్షా 50 వేల రూపాయలు అందించడం జరిగినది.

గణనాథుని ఊరేగింపు

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని పలు గ్రామపంచాయతీలలో గణనాథునికి భక్తులు మేళతాళాలతో ఊరేగింపు చేస్తూ ఉండ్రాలయ్య దండాలయ్య అంటూ గ్రామాలలో పండగ వాతావరణం నెలకొంది. పలు గ్రామాలలో భక్తులు లడ్డు వేలం పాటలో పాల్గొని లడ్డును దక్కించుకున్నారు. పార్టీ రెడ్డి పల్లి గ్రామంలో ఎస్సీ పాలెంలో పాడిన లడ్డు వేలం పాట ను 43100 ఎంపిటిసి తిరుపతి రాజు దంపతులు కైవసం చేసుకున్నారు. అలాగే గోపాలుని పల్లె గ్రామంలో లడ్డు వేలం పాటను 18000 రూపాయలకు వరమ్మ బీసీ వెల్ఫేర్ హాస్టల్ కైవసం చేసుకున్నారు. అలాగే పట్టణంలోని శివాజీ నగర్ లో లడ్డు వేలం పాటను 9500కు జాజం మణికంఠ పాడి కైవసం చేసుకున్నారు.

కదిరిబాబురావు విద్యాసంస్థల ఆధ్వర్యంలో గణపతి నిమజ్జన మహోత్సవం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కదిరి బాబురావు వ్యవసాయ మరియు ఉద్యాన కళాశాలలో ఏర్పాటు చేసిన గణపతికి సోమవారం వైభవంగా నిమజ్జన మహోత్సవం నిర్వహించారు. ట్రాక్టరు మీద గణేష్ విగ్రహాన్ని ప్రతిష్టించి అనంతరం బ్యాండ్ మేళాలు, బాణసంచా కాల్చుతూ విద్యార్థులు సిబ్బంది రంగులు చల్లుకుంటూ కోలాహలంగా నిమజ్జనానికి బయలుదేరి వెళ్లారు. ఈసందర్భంగా భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఉద్యాన కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, సిబ్బంది ఉన్నారు.

వినాయకుని లడ్డు రూ.57 వేలు

విశాలాంధ్ర-పామూరు : మండలం లోని దూబగుంట గ్రామంలో గత మూడు రోజుల నుండి భక్తులచే పూజలు అందుకుని గణనాథుని సోమవారం నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా వినాయకుని లడ్డుకు వేలంపాటి నిర్వహించగా ఆరవ బ్రహ్మచారి 57 వేల రూపాయలకు సొంతం చేస్తున్నారు.

నిమజ్జన ఊరేగింపుల్లో జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర-పర్చూరు: వినాయక నిమజ్జన ఊరేగింపులలో విగ్రహ కమిటీ వారు జాగ్రత్తలు తీసుకోవాలని బాపట్ల డీఎస్పీ గోగినేని రామాంజనేయులు తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్ పరిధిలోని జాగర్లమూడిలో నమోదైన ఎస్సీ,ఎస్టీ కేసు విచారణ కోసం పర్చూరు విచ్చేసిన డీఎస్పీ రామాంజనేయులు మాట్లాడుతూ నిబంధనల ప్రకారం నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించాలని, శాంతిభద్రతలకు విఘాతం కల్గగుండా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పోలీసువారి అనుమతులు తీసుకొని ఊరేగింపులు జరపాలని తెలిపారు. వీరివెంట గ్రామీణ సిఐ జీవీఎల్ శ్రీనివాసరావు ఉన్నారు.

వరద బాధితులకు రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర-పర్చూరు: వరద బాధితులకు ఆపన్నహస్తం అందించామని జాగర్లమూడి గ్రామానికి చెందిన తొండెపు వెంకటస్వామి లక్ష రూపాయలను సీఎం సహాయ నిధికి సోమవారం బ్యాంకు ద్వారా పంపించారు. దాతృత్వం చాటుకున్న వెంకటస్వామిని పలువురు అభినందించారు.

మహిళకు రక్తదానం

విశాలాంధ్ర-అద్దంకి : రక్త హీనతతో బాధపడుతున్న పట్టణానికి చెందిన ఒబ్బినేని వెంకాయమ్మకు ఏ పాజిటివ్ రక్తం అత్యవసరంగా ఎక్కించాలని వైద్యులు సూచించడంతో రోగి బంధువులు రోటరీ కార్యదర్శి చుండూరి మురళీసుధాకరరావును సంప్రదించగా అతను స్థానిక వ్యాపారి చేబ్రోలు పాండురంగారావును ప్రోత్సహించి రక్తదానం చేయించారు.రక్తదాతను రోటరీ అధ్యక్షులు అభినందించారు.రక్తదానం మీద అపోహలు వీడి ఆపదలో అవసరమైన వారికి రక్తదానం చేయాలని బ్లడ్ డొనేషన్ చైర్మన్ చుండూరి పేర్కొన్నారు.

గోవులకు దాణా వితరణ

విశాలాంధ్ర-అద్దంకి : రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో పట్టణంలోని వాసవినగర్‌లోని హరిహర గోకులంలోని గోవులకు రోటరీ మిత్రుల సౌజన్యంతో సోమవారం పదివేలు విలువచేసే 6బస్తాల తవుడు దాణాను వితరణ చేశారు.రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ ప్రాచీనకాలం నుండి సమాజంలో గోవు పాత్ర ముఖ్యమైనదని గోవులను రక్షించుకోవాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి చుండూరి మురళీసుధాకర్,సభ్యులు దేవపాలన,సందిరెడ్డి శ్రీనివాసరావు,జ్యోతి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులపై దృష్టి సారించండి:ఎంపీడీవో

విశాలాంధ్ర - కొరిశపాడు : మండలంలోని ఎస్సీ కాలనీలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు సైడ్ కాలువల్లో నిలిచిన మురుగును వెంటనే తొలగించాలని కొరిశపాడు మండల అభివృద్ధి అధికారి డి.సురేష్ బాబు పంచాయతీ గ్రామ కార్యదర్శులను ఆదేశించారు. సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ఆరోగ్యశాఖ వారితో కలిసి ప్రతి గ్రామంలో శానిటేషన్ తాగునీరులో క్లోరినేషన్ కాలువల్లో కుంటల్లో దోమల నివారణకు ఆయిల్‌బాల్స్ వేసి ప్రజల పట్ల బాధ్యత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ కాలనీ,జక్కంపూడి ప్రాంతాల్లో మాలకొండయ్య పర్యటన

-విజయవాడకు పూర్వ వైభవం తెచ్చే ఘనత చంద్రబాబుకే సాధ్యం

-ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య

విశాలాంధ్ర - చీరాల : సీఎం చంద్రబాబు కృషితో త్వరలోనే విజయవాడ మామూలు స్థితికి వస్తుందని,వరద సహాయక చర్యల్లో ప్రభుత్వ వ్యవస్థ సమష్టి కృషితో పనిచేస్తుందని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. సోమవారం విజయవాడ వరద బాధిత ప్రాంతాలైన వైఎస్సార్ కాలనీ, జక్కంపూడి ప్రాంతాల్లో పర్య టించి సహాయక చర్యలు ఎమ్మెల్యే పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విజయవాడ పరిస్థితులు చక్కదిద్దేందుకు సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర కృషి చేస్తున్నారన్నారు. మాకు కొన్ని ప్రాంతాల బాధ్యతలు అప్పజెప్పారని తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే పరిస్థితులు మారాయని అతి త్వరలోనే మామూలు స్థితికి విజయవాడ వస్తుందన్నారు. ముఖ్యమంత్రి పిలుపుమేరకు, వరద బాధితులకు ఉచిత సేవలు అందించేందుకు ప్రముఖ ఎల క్ట్రానిక్స్ దిగ్గజం ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ముందుకొచ్చిందని,వరద నీటిలో తడిచిన ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ వస్తువులకు ఉచిత సర్వీస్ అందిస్తామని ప్రకటించారన్నారు. స్పేర్ పార్టులపై 50 శాతం డిస్కౌంట్ ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇస్తుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ భాస్కర్,ఎమ్మెల్సీ అనురాధ, అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండలంలో పలుచోట్ల వినాయక చవితి పండుగను పురస్కరించుకొని, వినాయకుడికి కొన్నిచోట్ల తొమ్మిది రోజులు, మరి కొన్నిచోట్ల మూడు రోజులపాటు పూజలు నిర్వహించారు. మండల కేంద్రమైన పెద్ద దోర్నాలలో గణేష్ నగర్, హీరో షోరూం వద్ద, మరియు పీర్ల సావిటి గుండి వద్ద, గణపతి విఘ్నేశ్వర ఆలయం వద్ద, విఘ్నేశ్వరుని పూజలు నిర్వహించారు. మూడవరోజు హీరో షోరూం వద్ద, వినాయకుని నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మూడు రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాలు చేపట్టి, నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు , కమిటీ వారి ఆధ్వర్యంలో అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు. ఊరేగింపుగా గణనాథుని నిమజ్జనానికి తరలించారు.

ముంపు ప్రాంత బాధితులకు నిత్యవసరాలు పంపిణీ

విశాలాంధ్ర - కొరిశపాడు : జిల్లాలోని లంక గ్రామాల్లో నిరాశ్రయులైన వరద బాధిత కుటుంబాలకు హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టిఐ ప్రాజెక్ట్ మేదరమెట్ల ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు కూరగాయలు బ్రెడ్లు వృద్ధులకు దుప్పట్లు స్వచ్ఛంద సేవా సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బివి సాగర్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. లంక గ్రామాలను పట్టణాలను వరదలతో బీభత్సం సృష్టించటంతో ప్రజల యొక్క జీవనాన్ని దయనీయంగా మారిందని ఆయన తెలిపారు. లంక గ్రామాల్లో తినటానికి తిండి లేక వరద తాకిడికి నివాస గృహాలు కొట్టుకొని పోవటంతో నివాస గృహాలు కొట్టుకుపోయి నిస్తేజంగా ఆకలితో అలమటిస్తూ పునరావాస కేంద్రాల్లో చంటి పిల్లలతో వృద్ధులతో గర్భిణీ స్త్రీలతో దిక్కుతోచని స్థితిలో ఆకలితో కాలం గడుపుతున్నారన్నారు. లంక గ్రామాలకు నిత్యవసర సరుకులు కూరగాయలు రొట్టెలు వృద్ధులకు గర్భిణీలకు దుప్పట్లు పంపిణీ చేయడమే కాకుండా పూర్తిగా కూలిపోయిన గుడిసెల్లో నివాసం ఉంటున్న వృద్ధ మహిళలకు కొంతమేర ఆర్థిక సహాయం చేశారు. సహాయక కార్యక్రమంలో హెల్ప్ స్వచ్ఛంద సేవా సంస్థ టి ఐ ప్రాజెక్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

బాధితులకు అండగా రోటరీక్లబ్

విశాలాంధ్ర - మార్టూరు : విజయవాడ వరద బాధితులకు మార్టూరు రోటరీ క్లబ్ అండగా ఉంటుందని రోటరీ క్లబ్ రోటరీ జిల్లా మాజీ గవర్నర్ రాజశేఖర్ రెడ్డి అన్నారు.రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న విజయవాడ లంక ప్రాంతాల్లో పర్యటించారు. ప్రజలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరదల వల్ల వేల కోట్లు నష్టం జరిగిందని, ప్రభుత్వ సహాయంతో పాటు అందరం తమ వంతు సహాయ సహకారాలు అందజేయాలనే ఉద్దేశంతో రోటరీ క్లబ్ వారి ద్వారా నిత్యవసరాలను, శానిటరీ కిట్లను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు మద్దుమాల కోటేశ్వరరావు కార్యదర్శి మా దాల సాంబశివరావు ట్రెజరరీ గరిమిడి శ్రీనివాసరావు పాస్ట్ ప్రెసిడెంట్ రావి అంకమ్మ చౌదరి,శానంపూడి లక్ష్మయ్య,రోటరీ ఆంధ్ర రీజినల్ రీజియన్ సెక్రెటరీ కొల్లా సింగారావు విష్ణు బాబు,తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు వెంకటశేషయ్య సాయం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : విజయవాడలోని ఇటీవల కురిసిన వర్షాలకు నీటమునిగి నిరాశ్రయులైన వరదబాధితులను ఆదుకునేందుకు సీఎస్‌పురం గ్రామానికి చెందిన విజయవాడలో నివాసం ఉంటున్న పీవీఎస్ లేబరేటరీస్ అధినేత పాములపాటి వెంకటశేషయ్య పది లక్షల రూపాయల చెక్కును మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్‌కు సోమవారం ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా పది లక్షలు విరాళం అందజేసిన వెంకటశేషయ్యను మంత్రి నారా లోకేష్ అభినందించారు.

ఉపాధ్యాయుడు మృతి పట్ల ఏపీటీఎఫ్ సంతాపం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని చెన్నపునాయునిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఎస్‌జీటీగా ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న టి చెంచిరెడ్డి అనారోగ్యంతో సోమవారం ఒంగోలు కిమ్స్ వైద్యశాలలో మృతి చెందాడు. ఈయన మృతి పట్ల మండల ఏపీటీఎఫ్ నాయకులు అధ్యక్షులు తోట శ్రీనివాసులు, ఆనంద్‌బాబు, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్‌రసూల్ సంతాపం తెలియజేశారు. అనారోగ్యంతో ఉపాధ్యాయుడు చెంచిరెడ్డి మృతి చెందడం చాలా బాధాకరమని, ఈ సందర్భంగా ఆయన సంతాపం తెలియజేశారు.

బైకులు, ఢీకొని ముగ్గురికి గాయాలు



విశాలాంధ్ర- వెలిగండ్ల : మండ లంలోని రామలింగాపురం మలుపు వద్ద రెండు బైకులు ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలు కావ టంతో స్థానికులు వెలిగండ్ల ఎస్సై ఆహరోన్‌కి సమాచారం అందించ డంతో హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను కనిగిరి హాస్పటల్ కు తరలించారని స్థానికులు తెలిపారు.

పంటలు నమోదు చేయించుకోండి

విశాలాంధ్ర - బల్లికురవ : రైతులు ఖరీఫ్ లో సాగు చేసిన పంటలకు పంట నమోదు ఈకేవైసీ నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎస్విపి కుమారి రైతులకు సూచించారు.సోమవారం మండల పరిధిలోని కొనిదెనలో జరుగుతున్న పంట నమోదు కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ పంటలు సాగు చేసిన రైతులందరూ ఈ నెల 15 వ తేది లోపు రైతు సేవా కేంద్ర సిబ్బందికి వివరాలు తెలిపి పంట నమోదు చేయించుకొని ఈకేవైసి వెయ్యాలని కోరారు. వరి,మొక్కజొన్న,ప్రత్తి,మిరప పంటలే కాకుండా రైతులు సాగు చేసిన అరటి,చెరకు, సుబాబు లు,యూకలిప్టస్, పశుగ్రాసం నమోదు చేయాలని సిబ్బందికి తెలిపారు.

పెనుమూడి వారధి వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలి

రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి హేలా షారోన్

విశాలాంధ్ర - రేపల్లె : వినాయక విగ్రహాల నిమజ్జనం ప్రాంతాల్లో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని రేపల్లె రెవిన్యూ డివిజనల్ అధికారి బి ఎస్ హేలా షారోన్ అన్నారు. వినాయక విగ్రహాల నిమజ్జన ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సజావుగా జరిగేందుకు వీలుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రత్యేక ఏర్పాట్లపై పోలీసు అధికారులకు పలు కీలక సూచనలు తెలియచేశారు. విగ్రహాల నిమజ్జనాలలో ఎలాంటి అపశ్రుతులు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జన కార్యక్రమానికి వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా, ప్రమాదాలు సంభవించకుండా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. నిమజ్జన సమయంలో చిన్న పిల్లలను, మద్యంమత్తులో ఉన్నవారిని అనుమతించరాదన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో గజ ఈతగాళ్ళు, ఫ్లడ్ లైట్లు, లైఫ్ జాకెట్లు, నాటు పడవలు మొదలైనవి ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు.వినాయక విగ్రహాలు నిమర్జనం చేసే ప్రతి చోట కూడా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. కృష్ణా నదిపై ఉన్న పెనుమూడి వారధి ముఖ్యమైన ప్రాంతాలని, ఎక్కువ సంఖ్యలో ప్రజలు ఈ ప్రాంతాలలోనే నిమజ్జనాలు చేస్తారన్నారు. వినాయక చవితి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా భక్తులు ప్రతిష్టించుకున్న విగ్రహాలను కాలువలు, చెరువులు, నదుల వద్ద నిమజ్జనం చేసే ప్రాంతాలను ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులు ముందుగానే గుర్తించి, అక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కట్టుదిట్టమైన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నారని తెలిపారు. నిమర్జనం కోసం వచ్చే భక్తులు, విగ్రహాలు ప్రతిష్ఠించిన కమిటీ వారు పోలీసు వారు సూచించిన నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించి పోలీస్ వారికి సహకరించాలన్నారు. పోలీసు వారు సూచించే సూచనలు ప్రజల సౌకర్యార్థమేనని గ్రహించి, పోలీసులతో స్నేహంగా మెలుగుతూ ప్రతి విషయంలో సహకరించి, గణేష్ చతుర్థి పండుగను ఆనందోత్సవాలతో శాంతి భద్రతల మధ్య ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కే సాంబశివరావు, తాసిల్దార్ ఎం శ్రీనివాసరావు, పట్టణ సీఐ మల్లికార్జున రావు, రూరల్ సీఐ సురేష్ బాబు, రేపల్లె మండలం ప్రత్యేక అధికారి పానకాలరావు, నదీ పరివాహక ప్రాంత అధికారి నాగేశ్వర నాయక్, పంచాయతీ కార్యదర్శులు, ఆయా విగ్రహాల కమిటీ సభ్యులు, గణపతి ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు, డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

నూతన కమిషనర్‌గా సాంబశివరావు బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె పురపాలక సంఘ నూతన కమిషనర్‌గా కాకర్ల సాంబశివరావు సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. గత ఐదు నెలలుగా ఇక్కడ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న బి.ఆర్.కె శేషాద్రి బదిలీపై డిఎంఏ ఆఫీసుకు బదిలీ చేస్తూ రీజనల్ జాయింట్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం ఆదేశాలు వచ్చాయి. ఈ సందర్భంగా నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సాంబశివరావును కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు అభినందించారు.

వరద బాధితులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - రేపల్లె : చెరుకుపల్లి మండలం కనగాల గ్రామానికి చెందిన గుంటూరు అర్బన్ గౌడ సంఘం ప్రెసిడెంట్ పీటా సుబ్బరామయ్య వరద బాధితుల సహాయార్థం రూ.50,000 లు టీడీపీ నాయకులు అనగాని శివప్రసాద్‌కు అందచేశారు.

వైభవంగా గణేష్ నిమజ్జనోత్సవాలు

విశాలాంధ్ర - బల్లికురవ : మండలంలోని గణేష్ విగ్రహ నిమజ్జనోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. నక్కబొక్కలపాడు, బల్లికురవ, వైదన తదితర గ్రామాల్లో గత మూడు రోజుల నుండి విశేష పూజలు అందుకున్న గణనాథులు సర్వాంగ సుందరంగా అలంకరించుకొని నిమజ్జనానికి తరలి వెళ్లారు. ఈ ఉత్సవాలలో గుంటక తిరపరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి,రఘునాథరెడ్డి,సుధాకర్, బ్రహ్మంలు పాల్గొన్నారు.

నేడు బాపట్లలో విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ రాస్తోరోకో

విశాలాంధ్ర - బాపట్ల : విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం బాపట్లలో ఉదయం 11 గంటలకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాస్తోరోకో చేయనున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ తెలిపారు. సోమవారం ఏఐటీయూసీ కార్యాలయం వద్ద శామ్యూల్ విలేకర్లతో మాట్లాడుతూ విశాఖ ప్లాంటుకు సొంత గనులు కేటాయించి ప్రైవేటీకరణ చేయటాన్ని పూర్తిగా ఉపసంహరించుకోవాలని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని తెలిపారు. ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని రాస్తారోకోను జయప్రదం చేయాలని కోరారు. మామిడిబత్తుల ఆశోక్, సింహాద్రి శివయ్య పాల్గొన్నారు.

రైతులకు పశువుల దాణా పంపిణీ

విశాలాంధ్ర - రేపల్లె : వరద ముంపు గ్రామాలైన రేపల్లె రూరల్ మండలం పెనుమూడి, రావిఅనంతరం గ్రామాల్లో సంఘం డైరీ వారి ఆధ్వర్యంలో పశువులకు దాణా పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న అనగాని శివప్రసాద్, పంతాని మురళీధరరావు, ఎన్. వీకే ప్రసాద్(బుజ్జి), కేసన రామకృష్ణ, ఉప్పాల శ్రీనివాసరావు, కొక్కిలగడ్డ ధనుంజయ,టిడిపి నాయకులు రైతులుపాల్గొన్నారు.

కొత్తపాలెంలో వినాయక చవితి వేడుకలు

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం: మండలంలోని కొత్తపాలెం గ్రామంలో గుండుబోయిన బ్రదర్స్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు గుండు బోయిన మణికంఠ రెడ్డి, నాగిరెడ్డి, చిన్నస్వామి రెడ్డి, గుండు బోయిన పెద్ద స్వామి రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గుండు బోయిన రాఘవరెడ్డి, చింపిరిరెడ్డి , శ్రీనివాస్ రెడ్డి, అంజిరెడ్డి, వీరారెడ్డి, మణికంఠ రెడ్డి , సాయికుమార్ రెడ్డి, మురళి నాగేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, మణికంఠ రెడ్డి, బాల నాగాంజనేయులు రెడ్డి, అంజిరెడ్డి, కోటిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శంకర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, శీలం శివ శంకర్ రెడ్డి, దోమ మణికంఠేశ్వర్ రెడ్డి, కాశి రెడ్డి, హేమంత్ రెడ్డి, కోటిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, దోమ కృష్ణారెడ్డి, దోమ కిషోర్ రెడ్డి, గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు అండగా ప్రభుత్వం

ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

విశాలాంధ్ర-కొల్లూరు : వరదలు సృష్టించిన విలయం కారణాంగా నష్టపోయిన నదీ పరివాహక గ్రామాల బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. సోమవారం కొల్లూరు మండల పరిధిలోని జువ్వలపాలెంలో ఆయన పశు పోషకులకు సంగం మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో ఉచితంగా అందజేసిన ధాణాను ఆయన పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరదల సమయంలో సీఎం చంద్రబాబునాయుడు అధికార యంత్రాంగంతోపాటు, ప్రజాప్రతినిధు లను అప్రమత్తం చేసి ప్రాణ నష్టం వాటిల్లకుండా చేపట్టాల్సిన సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు దృష్టి పెట్టి ప్రజల ప్రాణాలను కాపాడటంపై శ్రద్ధ వహించారని కొనియాడారు. వరద ప్రభావిత ప్రాంతాలలో సహాయక చర్యలను యుద్ధప్రాతిపదికన చేపట్టి ప్రజలను ఆదుకోవడం జరిగిందన్నారు. ముంపు బాధితులను ఆదుకోవడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి చేస్తున్న సాయం మరువలేనిదని ఆయన అన్నారు. తొలుత ఆయన మండలపరిధిలోని రావికంపాడులో వర్షాల కారణంగా దెబ్బతిన్న వరి పొలాలను పరిశీలించారు. కార్యక్రమంలో సంగం డైరీ డైరెక్టర్ గుత్తికొండ జ్ఞానానంద భగవాన్, మాజీ ఎంపీపీ కనగాల మధుసూదన్‌ప్రసాద్, మాజీ సర్పంచి యార్లగడ్డ శ్రీనివాసరావు, వీఆర్‌కే చారిట్రబుల్ ట్రస్టు ఫౌండర్ వేములపల్లి రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నియంతకు జనం గుణపాఠం

టీడీపీ జిల్లా అధ్యక్షుడు సలగల రాజశేఖర్‌బాబు

విశాలాంధ్ర - బాపట్ల : టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్ట్ చేసిన నియంత జగన్‌కు రాష్ట్ర ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పారని టీడీపీ జిల్లా అధ్యక్షులు సలగల రాజశేఖర్‌బాబు తెలిపారు. ఆయన కార్యాలయంలో సోమవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సలగల మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ఏ నేరం చేయకపోయిన 22 నెలల క్రితం నమోదైన అక్రమ కేసులో అరెస్ట్ చేయటం సిగ్గు చేటని ప్రపంచ దేశాలు ఖండించాయన్నారు. 52 రోజుల పాటు చంద్రబాబును జైల్లో పెట్టి జగన్ పైచాచిక ఆనందం పొందారన్నారు. ప్రపంచంలో 70s పైగా దేశాలు చంద్రబాబు అరెస్టును వ్యతిరేకించి నినదించాయన్నారు. కేవలం తన సామాజిక వర్గానికి చెందిన ఐఏఎస్ ఐపీఎస్ అధికారిని సిట్ అధినేతగా పెట్టి స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఔటర్ రింగ్ రోడ్డు విషయంలో చంద్రబాబు, లోకేష్‌పై అక్రమ కేసులు పెట్టడానికి ఆనాడు ఉన్న వైసీపీ ప్రభుత్వం కుట్ర చేసిందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో 3 వేల కోట్లు, 300 వందల కోట్లు, 30 కోట్ల అని పలు రకాలుగా వైసీపీ పెద్దలు ఆరోపించి నేటికి నిరూపించలేకపోయారన్నారు. జగన్ నియంత పాలన మీద విసిగిపోయిన ప్రజలు చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా కేవలం 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. ప్రజారంజక పాలన అందించేందుకు చంద్ర బాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు ఆర్థిక పురోగమనం వైపు పరిగెత్తిస్తున్న చంద్రబాబు నాయుడుకి మనస్పూర్తిగా అభినందనలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

విశాలాంధ్ర-ఒంగోలు : నగరంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్‌కి సీపీఐ, సీపీఎం ఒంగోలు నగర కమిటీల ఆధ్వర్యంలో అర్జీలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి, సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి జి రమేష్ మాట్లాడుతూ నగరంలో తీవ్రంగా ఉన్న మంచినీటి సమస్యలు పరిష్కరించాలని పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని, నగరంలో బాలాజీనగర్, మర్రిచెట్టు అవతల శ్మశానాలు ఏర్పాటు, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని, కుక్కలబెడద నుండి ప్రజలను చిన్నపిల్లలను కాపాడాలని కోరారు. సీపీఐ నగరనాయకులు యు ప్రకాష్ రావు, ఎస్టీ సర్దార్ కొత్తకోట వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, శ్రీరాం శ్రీనివాసులు, సుందరం, ఎస్‌కె గఫూర్, సీపీఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు దామా శ్రీనివాసులు, తంబి శ్రీనివాసులు,ఎస్ హనుమంతరావు, మారెళ్ళ సుబ్బారావు పాల్గొన్నారు.

నారా లోకేష్‌ను కలిసిన సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటసుబ్బారెడ్డి సోమవారం విజయవాడ కలెక్టరేట్లో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ క్రమంలో కనిగిరి నియోజకవర్గంలోని పలు ప్రజా సమస్యల గురించి చర్చించి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరునట్లు దొడ్డ వెంకటసుబ్బారెడ్డి తెలిపారు.

పూజలు అందుకుంటున్న గణనాథుడు

విశాలాంధ్ర-ముండ్లమూరు : వినాయకచవితి సందర్భంగా పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణనాధులకు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. మండలంలోని పసుపుగల్లు, ముండ్లమూరు, నాయుడుపాలెం, మారెళ్ళ, చింతలపూడి, పోలవరం, శంకరాపురం, నూజిల్లపల్లి, నందమూరి నగర్, ఉమామహేశ్వరపురం, పూరి మెట్ల, భీమవరం తదితర గ్రామాలలో మూడవరోజు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పూజారి దుర్భాకుల నగేష్ శర్మ వేదమంత్రోచ్ఛారణల మధ్య పూజలు సాగాయి. భక్తులు భక్తిశ్రద్ధలతో వినాయక మండపాలకు చేరుకొని పూజలు నిర్వహిస్తున్నారు. మండపాల వద్ద భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తున్నారు.

అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండల కేంద్రమైన నాగులుప్పలపాడు గ్రామంలో అక్రమంగా మద్యం నిలువ చేసి అమ్మకాలు సాగిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్న సంఘటన సోమవారం నాడు జరిగింది. వివరాలు ప్రకారం నాగులుప్పలపాడు గ్రామానికి చెందిన పోలినేని శ్రీనివాసరావు అక్రముగా మద్యం వ్యాపారం సాగిస్తున్నారని సమాచారం అందడంతో అతన్ని అదుపులోకి తీసుకొని విచారించారు. అతని వద్ద ఉన్న 25 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని అతను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై బి శ్రీకాంత్ తెలిపారు.

పోతురాజు కాలువను ఆధునీకరించాలి

విశాలాంధ్ర-ఒంగోలు: ఒంగోలు నగరంలో పోతురాజు కాలువ త్వరగా ఆధునికరించాలని ఒంగోలు నగర పాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ .వై వెంకటేశ్వరరావు సోమవారం ఒంగోలు సిటిజన్ అసోసియేషన్ సభ్యులు కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది . పోతురాజు కాల్వ గతంలో ఆధునికరణ పనులు 20 శాతం పనులు మాత్రమే జరిగాయి అది కూడ క్వాలిటీ లేని నిర్మాణం జరిగింది చాల చోట్ల గోడలు కూలి పోయాయి నాసి రకం కాంక్రీట్ పనులు చేసి 30 నుంచి 40 కోట్లు బిల్లు లు కూడ చేసుకున్నారు . ఇప్పటికైనా పోతురాజు కాల్వ ఆధునికరించాలని రెండు వైపుల ఆక్రమణలు తొలిగించి రెండువైపులా రోడ్డు నిర్మాణం చేసి నగరం మరియు కర్నూలు రోడ్డు ముంపు నుంచి నగర ప్రజలను కాపాడాలని కోరడం జరిగింది . కాల్వ 518 అడుగులు వెడల్పు నగరంలో 9 కిలోమీటర్ల దూరం ఉంటుంది . నగర కమిషనర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ త్వరలో మూడు నాలు శాఖల అధికారులతో బృందం పర్యటిస్తానని పనులు మొదలు అవుతుంది అని ఒంగోలు సిటిజన్ అసోసియేషన్ ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారు. నగర పాలక సంస్థ కమిషనర్ కలిసిన ప్రతినిధుల బృందం కొల్లా మధు , మారెళ్ళ సుబ్బారావు , ధన్నారపు మస్తాన్ రావు , రామయ్య చౌదరి పాల్గొన్నారు .

ఉచిత ఇసుక వాహనాల

రవాణా చార్జీలు తగ్గించటమే ప్రభుత్వ లక్ష్యం

కలెక్టర్ వెంకటమురళి

విశాలాంధ్ర - బాపట్ల : ఉచిత ఇసుక విధానంలో వాహనాల రవాణా చార్జీలను తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఉచిత ఇసుక విధానంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం జరిగింది. ఇసుక అత్యంత తక్కువ ధరకే వినియోగదారులకు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఇసుక రేవుల వద్ద వాహనదారులు గంటల తరబడి నిల్చునే పరిస్థితి లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఇందులో భాగంగా ఇసుక రవాణా చార్జీలను తగ్గిస్తూ జిల్లా స్థాయి కమిటీ నిర్ణయం తీసుకుందని ప్రకటించారు. 4.5 మెట్రిక్ టన్నుల ఇసుక 10 కిలోమీటర్లలోపు ఒక ట్రాక్టర్ రవాణా ఖర్చు కేవలం రూ. 549లు నిర్ణయించామన్నారు. అలాగే 20 కిలోమీటర్లకు రూ.1,098లు ధర, 30 కిలోమీటర్లకు రూ.1,647లు ధర, 40 కిలోమీటర్ల వరకు రూ. 2,196లు ధర, 40 కిలోమీటర్లు దాటితే కిలోమీటర్‌కు ఆరు రూపాయల చొప్పున ధర ఉంటుందన్నారు. 6 టైర్ల వాహనానికి, 10 టైర్ల వాహనానికి ధరలను నిర్ణయించామన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలన్నారు. ఉచిత ఇసుక విధానంలో వాహనాల రవాణా చార్జీలు ప్రజలకు కొంత భారంగా ఉండటాన్ని ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఈ నేపథ్యంలో ధరలు తగ్గించడానికి జిల్లాస్థాయి కమిటీలో వాహనాల యజమానులతో చర్చించి ధరలు నిర్ణయించామన్నారు. బాపట్ల జిల్లాలో ప్రస్తుతం జువ్వలపాలెం, గాజుర్లంక ప్రాంతాల్లో ఇసుక రేవులు ఉన్నాయన్నారు. ఇసుక లభ్యత ఉండే ప్రాంతాలలోని సచివాలయాల వద్ద ప్రజలు బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. లేదా ఆన్ లైన్ లో చేసుకోవచ్చున్నారు. వినియోగదారుడికి, వాహనదారుడుకి ఎలాంటి సంబంధం ఉండదని స్పష్టం చేశారు. వినియోగదారులకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అదనపు వసూళ్లకు పాల్పడే వాహనదారుల నుండి వినియోగదారులకు ఎలాంటి సంబంధం లేకుండా ఈ విధానం అమల్లోకి వస్తుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, మైన్స్ ఎడి రాజేష్, ఆర్ టి ఓ, వాహనాల అసోసియేషన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించాలి

ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి

విశాలాంధ్ర-గిద్దలూరు : నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించాలని, జరిగే అభివృద్ధి కార్యక్రమాలలో నాణ్యత పాటించకుంటే చర్యలు తప్పవని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మండల అధికారులకు సూచించారు. సోమవారం ఉదయం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఆరు మండలాల ఎంపీడీఓ అధికారులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఎటువంటి సమస్యలు ఉన్న వెంటనే వాటిని పరిష్కారం చేయాలన్నారు. అభివృద్ధి విషయంలో నాణ్యతా లోపం లేకుండా చూడాలని, ప్రభుత్వ ఆదేశాలను అధికారులు తప్పనిసరిగా పాటించాలన్నారు. గ్రామాల్లో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేయాలని, త్రాగునీటి సమస్యలు, రహదారుల సమస్యలు ఉంటే వాటిని పరిష్కారం చేయాలని, గ్రామాల్లోని రైతులకు అధికారులు అందుబాటులో ఉండాలని వర్షాకాల సమయంలో వారికీ తగిన సూచనలు ఇవ్వాలన్నారు. గ్రామాల్లో అసంపూర్తిగా ప్రభుత్వ భవనాలను పూర్తి చేసి ప్రారంభిస్తామన్నారు. ఎన్డీయే ప్రభుత్వం చేపట్టే ప్రతీ కార్యక్రమం గ్రామాల అభివృద్ధి, రైతుల సంక్షేమం, ప్రజా సంక్షేమం కోసమేనని, ప్రతీ అధికారి గ్రామాలలో అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాలకు చెందిన ఎంపీడీఓ అధికారులు పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేయాలి

- జిల్లా అడిషినల్ ఎస్పీ నాగేశ్వరరావు

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించుటకు ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ (క్రైమ్)యస్.వి.శ్రీధర్ రావు, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరరావు, పోలీస్ అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమం నిర్వహించారు. ఫిర్యాదుదారులతో అధికారులు ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి సవివరంగా అడిగి తెలుసుకుని ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఆయా ఫిర్యాదులపై పోలీస్ అధికారులు సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి ఫిర్యాదుదారులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భర్త/అత్తారింటి వేధింపులు,జాబ్ మోసాలు, భూవివాదాలు మరియు ఇతర సమస్యల గురించి విన్నవించుకున్నారు. తన వద్ద ఉన్న ఆర్థోపెడిక్ సంబంధించిన స్కానింగ్ మిషన్ని నెల్లూరుకు చెందిన ఒక వ్యక్తి ఒక సంవత్సరం వరకు నెలకు రూ.10,000 చొప్పున లీజుకు తీసుకొని లీజు డబ్బులు మొదట సక్రమంగా చెల్లించి తర్వాత ఒక సంవత్సరం నుండి లీజు డబ్బులు చెల్లించకుండా మోసం చేస్తున్నాడని ఒక మెడికల్ ఆఫీసర్ ఫిర్యాదు.తన కుమారునికి ఒంగోలు కలెక్టరేట్ లో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి కృష్ణా జిల్లా, చందర్లపాడు మండలంకు చెందిన ఒక వ్యక్తి తన వద్ద రూ.1,50,000 తీసుకొని ఉద్యోగం ఇప్పించకుండా మోసం చేశాడని ఒంగోలు మండలంకు చెందిన ఒక మహిళ ఫిర్యాదు.

వరద బాధితులకు చేయూత

విశాలాంధ్ర-గిద్దలూరు : విజయవాడ వరద బాధితులకు గిద్దలూరు పట్టణంలో దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందిస్తున్నారు. స్వచ్ఛంద సంస్థలు, పలువురు ప్రముఖులు తమ సహాయాన్ని అందచేస్తుండగా, విజయవాడ వరద బాధితులకు అండగా మేము సైతం అంటూ పట్టణానికి చెందిన జీవనజ్యోతి విద్యాసంస్థల కరస్పాండెంట్ కంకర శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కళాశాల సిబ్బంది మరియు డిగ్రీ, ఇంటర్మీడియట్, ఒకేషనల్ కళాశాలల విద్యార్థులు ముందుకు వచ్చింది వరద బాధితులకు రూ. 1,30,600 లను సేకరించి, ఆ నగదును చెక్కు రూపంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డికి అందచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ రెడ్డి, నిరంజన్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా శ్రీపతి ప్రకాశం

విశాలాంధ్ర-ఒంగోలు: ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా శ్రీపతి ప్రకాశం నీ నియమిస్తూ ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున కర్గే ఆదేశాల మేరకు ఏఐసిసి జనరల్ సెక్రెటరీ కేసి వేణు గోపాల్ న్యూఢిల్లీలో ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శ్రీపతి ప్రకాశం మాట్లాడుతూ తాను 47 సంవత్సరాల నుండి సుదీర్ఘంగా కాంగ్రెస్ పార్టీలో వివిధ శాఖలలో పని చేస్తున్నానని నాకు ఈ అవకాశం ఇచ్చిన ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ కర్గేకి, సోనియా గాంధీకి,పార్లమెంటరీ ప్రతిపక్ష నేత యువ నేత రాహుల్ గాంధీకి, జిల్లా అధ్యక్షులకు,నగర అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీపతి ప్రకాశం నియామకం పట్ల పలువురు రాష్ట్ర జిల్లా కాంగ్రెస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు.

శ్రీనివాసరావుకి పాన్ ఇండియా ఐకానిక్ అవార్డు

విశాలాంధ్ర - చీరాల : ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కెన్నడి నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో పాన్ ఇండియా ఐకానిక్ అవార్డ్స్ ను దేశంలోని మొత్తం 1200 మందికి అందజేయడం జరిగింది.ఈ అవార్డును టీచర్స్ డేను పురస్కరించుకొని భారతదేశంలో ఉన్న వివిధ ప్రైవేట్ స్కూల్స్,కాలేజిలలో ఉత్తమ విద్యను బోధించిన కొంతమందినీ ఎంపిక చేసి ఈ అవార్డును (ఉత్తమ ఉపాధ్యాయుడు) ప్రధానం చేశారు.అందులోని భాగంగా చీరాల మండలం బోయినవారిపాలెం గ్రామానికి చెందిన శ్రీ శ్రీనివాస కాంపిటీటివ్ అకాడమీ డైరెక్టర్ యర్రాకుల శ్రీనివాసరావుకి ఈ అవార్డును అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావుని ఉపాధ్యాయులు అధ్యాపకులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ లక్ష్మణరావు,సైకాలజిస్ట్ ప్రత్యూష సుబ్బారావు,అనిల్ కుమార్, రామనాథం తదితరులు పాల్గొన్నారు.

జేసీగా ప్రకార్‌జైన్ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లా సంయుక్త కలెక్టర్‌గా నియమితులైన ప్రకార్ జైన్ సోమవారం తొలిసారిగా కలెక్టరేట్‌కు చేరుకుని ఛార్జ్ తీసుకున్నారు. బాపట్లకు జేసీగా నియమితులైన వెంటనే ఆయన జిల్లాకు చేరుకున్నారు. అప్పటికే వరద విపత్తు నిర్వహణ ప్రకటించడంతో కలెక్టర్ జె వెంకటమురళిని కొల్లూరులో కలుసుకుని బాధ్యతలు చేపట్టారు. కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబంర్‌కు చేరుకున్న అనంతర ప్రజా సమస్యల పరిష్కార వేదికకు హాజరయ్యారు.

బాధితులకు న్యాయం చేస్తాం: ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : చట్ట పరిధిలో విచారించి ఫిర్యాదుదారుల సమస్యలు పరిష్కరించి బాధితులకు న్యాయం చేస్తామని ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కుటుంబ సమస్యలు, ఆర్థిక నేరాలు, భూవివాదాలు ప్రజలు ఎస్పీకి విన్నవించుకున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 42 మంది ఫిర్యాదీదారులు ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. సమస్యలను క్షుణ్ణంగా విని, వినతులను పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి త్వరిత గతిన విచారించి నిర్దిష్ట గడువులోపు చట్టపరిధిలో సమస్య పరిష్కరించాలని, సమస్య పరిష్కరానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను కార్యాలయానికి పంపాలని ఆదేశించారు. అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, ఎస్.ఐ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

28,29 తేదీల్లో టైప్ రైటింగ్ పరీక్షలు

విశాలాంధ్ర - రేపల్లె : స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్, ఆంధ్రప్రదేశ్, మంగళగిరి వారు నిర్వహించే మాన్యువల్ టైప్ రైటింగ్ పరీక్షలను స్టేట్ టెక్నికల్ బోర్డు ఈ నెల 28, 29 తేదీ లలో నిర్వహిస్తున్నట్లు ఏపీ టైపు రైటింగ్ షార్ట్ హ్యాండ్ ఇనిస్టిట్యూషన్ అసోసియేషన్ గౌరవ అధ్య క్షులు సివి మోహన్ రావు సోమవారం తెలిపారు.

టైప్ పరీక్షలను, ఇంగ్లీష్, తెలుగు భాషలలో లోయర్, హయ్యర్ గ్రేడ్, హైస్పీడ్ పరీక్షలను, ఇంగ్లీష్ జూనియర్ గ్రేడ్ పరీక్షను, హిందీలో లోయర్, హైయ్యర్ గ్రేడ్ పరీక్షలను, రాష్ట్రవ్యాప్తంగా 35 కేంద్రాలలోనూ, తెలుగు ఇంగ్లీష్ షార్ట్ హ్యాండ్ పరీక్షలను సెప్టెంబర్ 21, 22 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా 6 కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు ఏపీ టైప్ రైటింగ్ అండ్ షార్ట్ హ్యాండ ఇనిస్టిట్యూట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సివి మోహన్‌రావు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విజయవాడ షార్ట్ హాండ్ కేంద్రాన్ని రద్దు చేసి, గుంటూరులో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పరీక్షలకు ఇంకా 75 రోజుల సమయం ఉన్నందున, వెంటనే స్థానికంగా ఉన్న టైప్ ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ సంప్రదించాలని ఆయన కోరారు.

వినాయక విగ్రహాల

నిమజ్జనాలకు పటిష్ట బందోబస్తు

◈ జిల్లాలో 1536 వినాయక విగ్రహాలు ఏర్పాట్లు

◈ ఎస్పీ తుషార్‌డూడీ

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో వినాయక విగ్రహాల నిమజ్జన ప్రదేశాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ తుషార్ డూడీ తెలిపారు. జిల్లాలోని సూర్యలంక, వాడరేవు లలో వినాయక విగ్రహాలు నిమర్జనం చేసే ప్రదేశాలను సోమవారం ఎస్పీ పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ అధికారులు తీసుకున్న భద్రత చర్యలు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తీసుకున్న ముందస్తు చర్యల గురించి చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వినాయక విగ్రహాల నిమజ్జనానికి వచ్చే వాహనాల రద్దీకి అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. వరుస క్రమంలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయించాలన్నారు. నిమజ్జనం చేయడానికి తీసుకువచ్చే వినాయకుని విగ్రహంతో పాటు ఎక్కువమంది స్థానిక భక్తులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. వారందరిని నిమర్జనం జరిగే ప్రదేశానికి అనుమతిస్తే ఏవైనా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. విగ్రహంతో పాటు ఐదు నుండి పది మందిని మాత్రమే అనుమతించాలన్నారు. మహిళలు, పిల్లలు, మద్యం సేవించిన వారిని అనుమతించరాదన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నిమర్జనానికి వెళ్లే వాహనాలు, నిమజ్జనం ముగించుకొని వచ్చే వాహనాలు వేరు మార్గాలలో ప్రయాణించే విధంగా చూసుకోవాలన్నారు. వీలైనంతవరకు రాత్రి 10 గంటలలోపు నిమజ్జనాలు ముగిసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. తగిన లైటింగ్ ఏర్పాటు చేసుకోవాలని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, పోలీసు అధికారులు, సిబ్బంది 24/7 నిమర్జనం ప్రదేశాలలో అప్రమత్తంగా విధు లు నిర్వహించాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో మొత్తం సుమారు 1536 వినాయక విగ్రహాలను ప్రజలు ఏర్పాటు చేశారన్నారు. జిల్లా వ్యాప్తంగా సోమవారం సుమారు 341 వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయనున్నారన్నారు. దానికి అనుగుణంగా జిల్లాలో ఉన్న సుమారు 200 నిమర్జన ప్రదేశాలలో పటిష్ట భద్రత చర్యలు తీసుకొని, తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు సూర్యలంక, వాడరేవు ఇతర సముద్రతీర ప్రాంతాల్లో ఎక్కువ సంఖ్యలో వినాయక విగ్రహాలను నిమర్జనలు జరుపుతారన్నారు. జిల్లా పరిధిలోనివే కాకుండా చుట్టుపక్కల ఉన్న జిల్లాల నుండి సైతం అధికసంఖ్యలో వినాయక విగ్రహాలు నిమర్జనానికి తీసుకొని వస్తారన్నారు. వాటిని దృష్టిలో ఉంచుకొని తగిన ముందస్తు చర్యలను తీసుకున్నామన్నారు. గజఈతగాళ్లను నియమించి, లైఫ్ జాకెట్లు సిద్ధంగా ఉంచామన్నారు. డిఎస్పీ జగదీష్ నాయక్, జిల్లా ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, బాపట్ల రూరల్ ఇన్స్పెక్టర్ గంగాధరరావు, చీరాల రూరల్, వేటపాలెం ఎస్.ఐలు, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది ఉన్నారు.

19 నుంచి జిల్లాస్థాయి క్విజ్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - బాపట్ల : ఆర్.బి.ఐ ఆవిర్భవించి 90 ఏళ్లు గడుస్తున్న నేపథ్యంలో క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహించే పోటీలకు సంబంధించిన గోడ పత్రాలను కలెక్టర్ సోమవారం విడుదల చేశారు. ప్రతిభావంతులైన విద్యార్థుల ప్రతిభను మెరుగులు దిద్దడానికి ఆర్.బి.ఐ మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. గ్రాడ్యుయేషన్ విద్యనభ్యసించే విద్యార్థులకు మాత్రమే క్విజ్ పోటీలో పాల్గొనే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 19 నుంచి 21 వరకు బాపట్ల జిల్లా స్థాయిలో క్విజ్ పోటీలు జరుగుతాయన్నారు. ఈనెల 17వ తేదీలోగా తమ పేర్లు ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. https://www.rbi90quiz.in వెబ్‌సైట్ అందుబాటులో ఉంటుందని, పేర్ల నమోదుకు ఎలాంటి రుసుం లేదన్నారు. జిల్లా స్థాయి పోటీల్లో ఎంపికైన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనడానికి అనుమతి ఉంటుందన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతిగా రూ. రెండు లక్షలు, ద్వితీయ బహుమతిగా రూ.1.5 లక్షలు, రూ.ఒక లక్ష నగదు తృతీయ బహుమతిగా ఆర్.బి.ఐ ప్రకటించిందన్నారు. తదుపరి జోనల్ స్థాయిలో (ఐదు రాష్ట్రాల స్థాయిలో) పోటీలు జరుగుతాయని, అర్హులైన వారు తదుపరి జాతీయస్థాయిలో జరిగే పోటీలలో పాల్గొనవచ్చున్నారు. ఈ పోటీలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రయాణ ఖర్చులు, వసతి సౌకర్యం ఆర్.బి.ఐ కల్పిస్తుందన్నారు. ఆసక్తిగల విద్యార్థులంతా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలకు సమాచారాన్ని తెలియపరచాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఎల్ డి ఎం శివకృష్ణ, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

'వాడరేవు'ను సందర్శించిన ఎస్పీ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : జిల్లా ఎస్పీ తుషార్ డూడి చీరాల మండలం వాడరేవు గ్రామ పంచాయతీలోని సముద్ర తీరాన్ని సందర్శించారు. సముద్రతీరంలో వినాయక విగ్రహాల నిమజ్జన ప్రదేశాలను పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిమజ్జన సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ గురించి సూచనలు చేశారు. గజ ఈతగాళ్లు అందుబాటులో ఉండాలని అన్నారు. చీరాల డీఎస్పీ జగదీష్ నాయక్, సీఐలు, ఈపురుపాలెం ఎస్సై ఏం వి శివకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

నష్ట పోయిన రైతులను ఆదుకోవటమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

విశాలాంధ్ర - వేమూరు : భారీ వర్షాల కారణంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పంటలు నీట మునిగి రైతులకు అపార నష్టం వాటిలిందని నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చర్యలు తీసుకుంటున్నారని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలియజేశారు. సోమవారం మండలంలోని కోడిపర్రు, పెనుమర్రు, అబ్బనగూడవల్లి, రావికంపాడు గ్రామాల్లో వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ శాఖ రెవెన్యూ అధికారు లతో మాట్లాడారు, పంట నష్టపోయిన పొలాలను ఎన్యు మరేషన్ సక్రమంగా చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ జరిగని విపత్తు జరిగిందని దీని ద్వారా అటు పంట పొలాలు వరదల మూలంగా ఇళ్లల్లోకి నీరు చేరి అనేక కుటుంబాలు నిరాశ్రయులయ్యారన్నారు.వర్షాలు వరదల కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వపరంగా ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చర్యలు తీసుకుంటున్నారని ఆనంద్‌బాబు వివరించారు. ఆయనతోపాటు మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్, జనసేన సమన్వయకర్త ఉసా రాజేష్, మాజీ సర్పంచ్ మన్నే పసి, రామయ్య , సుమంత్ తదితరులు ఉన్నారు.